నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శుక్రవారం 10 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 10, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12




మిర్యాలగూడలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల కోలాహలం

# బీఆర్ఎస్.. నామినేషన్ జోష్

**అభిమానులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ**

**సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దాఖలు**

**పలుచోట్ల నామినేషన్లు వేసిన ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు**

**నేడు నామినేషన్లకు తుది గడువు**

**13న పరిశీలన, 15న ఉపసంహరణకు ఆఖరు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల కోలాహలం నెలకొన్నది. గురువారం మంచిరోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. కోదాడ, ఆలేరు మినహా పది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో పూజలు చేసి, వేలాది మంది అభిమానులు, కార్యకర్తల మధ్య నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ ఆఫీసుకు ర్యాలీగా బయల్దేరారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తిలో గాదరి కిశోర్‌కుమార్, హుజూర్‌నగర్‌లో శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. దేవరకొండలో రమావత్ రవీంద్రకుమార్, మిర్యాలగూడలో నల్లమోతు భాస్కర్‌రావు, నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య, నల్లగొండలో కంచర్ల భూపాల్‌రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరులో నోముల భగత్‌కుమార్, మునుగోడు నియోజకవర్గం చండూరులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి నామినేషన్ వేశారు. గులాబీ జెండాలతో ఎటూ చూసినా జన సందడి కనిపించింది. బీఆర్ఎస్‌లో పండుగ వాతావరణం కనిపించింది. ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేశారు. నామినేషన్ల స్వీకరణకు శుక్రవారం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్9(నమస్తే తెలంగాణ)*



దేవరకొండలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్



నకిరేకల్‌లో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్య, జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత సుధాకర్



చండూరులో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో నాయకులు ఆనంద భాస్కర్, పల్లె రవి కుమార్



నిడమనూరులో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్, చిత్రంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ తదితరులు



నల్లగొండలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నేతలు కిషన్‌రెడ్డి, సైదులు గౌడ్

## రేవంత్‌రెడ్డీ.. ఖబడ్దార్

రాచకొండ మీ అయ్య జాగీరా..?

మా భూములే లాక్కుంటామంటూ కుట్ర చేస్తవా..?

పాలాల జోలికొస్తే ఉరికిచ్చి కొడ్తం

సమైక్య పాలనలో బీడీఎల్ పేరుతో వస్తెనే తిప్పికొట్టినం

అమరావతి తరహాలో కుట్ర తెలంగాణలో నడవదంటూ రేవంత్ రెడ్డిపై రైతులు, గిరిజనుల ఆగ్రహం

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తామని శపథం

11లో..



చండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు